నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# జనగామ

శనివారం 7 అక్టోబర్ 2023 | SATURDAY, OCTOBER 7, 2023 | JANAGAON | పేజీలు PAGES : 12

రెండు నియోజకవర్గాల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు

ఓరుగల్లులో ప్రత్యర్థుల గుండెలు జల్లుమనేలా సభలు

తెలంగాణ ఉద్యమానికి ఓరుగల్లే ఊపిరిలూదింది

మొదటినుంచీ అండగా ఉన్న ఇక్కడి ప్రజలకు రుణపడి ఉంటా..

బీఆర్‌ఎస్ వైపు స్కీములు.. కాంగ్రెస్ వైపు స్కాములు..

ఈ గట్టున రైతుబంధు.. ఆ గట్టున రాబందులు

తెలంగాణను కాంగ్రెస్ 60 ఏండ్లు ఆగం చేసింది

ఒకేరోజు 15,072 మందికి సంక్షేమ పథకాలు అందించడం గొప్ప విషయం

ఎన్నికల వేళ ప్రజలు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి

వరంగల్ పశ్చిమ, తూర్పు నియోజకవర్గ సభల్లో బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్



వరంగల్ పశ్చిమలో దాస్యం వినయ్‌భాస్కర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతున్న మంత్రి కేటీఆర్

వెస్ట్‌లో వినయన్నను రికార్డ్ మెజారిటీతో గెలిపించాలి

ఈస్ట్‌లో నిలిచేది గెలిచేది నరేందరే

IV

## దాస్యం, నన్నపునేనిని

# ఆశీర్వదించండి



వరంగల్ తూర్పు ఎమ్మెల్యేగా నన్నపునేని నరేందర్‌ను ఆశీర్వదించాలని కోరుతున్న మంత్రి కేటీఆర్



హనుమకొండలోని హయగ్రీవాచారి మైదానంలో బీఆర్‌ఎస్ బహిరంగ సభకు వేలాదిగా తరలివచ్చిన ప్రజలు, పార్టీ శ్రేణులు



'అన్నా అంటే నేనున్నా' అని స్పందించే అద్భుతమైన నాయకుడు దాస్యం వినయ్‌భాస్కర్, మీ అందరి అభిమాన నాయకుడు నన్నపునేని నరేందర్‌ను మరోసారి ఆశీర్వదించి రికార్డు మెజార్టీతో గెలిపించాలి' అని వరంగల్ పశ్చిమ, తూర్పు నియోజకవర్గాల ప్రజలకు బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖల మంత్రి కేటీఆర్ పిలుపునిచ్చారు. హనుమకొండలోని హయగ్రీవాచారి మైదానంలో ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్, ఖిలా వరంగల్ వాకింగ్ గ్రౌండ్‌లో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన బీఆర్‌ఎస్ బహిరంగ సభ, సంక్షేమ సభల్లో మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, సత్యవతి రాథోడ్‌తో కలిసి మంత్రి రామన్న మాట్లాడారు. వచ్చే ఎన్నికలు చాలా కీలకమైనవని, ప్రజలు బాగా ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని సూచించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న కేసీఆర్ వైపా.. స్కాములు, అబద్ధాలు, మోసాలతో కాలం గడిపే బీజేపీ, కాంగ్రెస్‌లవైపా తేల్చుకోవాలని కోరారు.

-వరంగల్, అక్టోబర్ 6 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)/ వరంగల్ (నమస్తే తెలంగాణ)

### అభివృద్ధి, సంక్షేమ ఉత్సవం

- మంత్రి కేటీఆర్ ఆధ్వర్యాన ప్రగతి జాతర
- నగరంలో రూ.వెయ్యి కోట్లతో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం, శంకుస్థాపన
- వరంగల్ ఈస్ట్, వెస్ట్ నియోజకవర్గాల్లో వేలాది మందికి సంక్షేమ ఫలాల అందజేత
- దూపకుంటలో పేదల డబుల్ బెడ్‌రూం ఇండ్లు, మడికొండలో క్వాడ్రంట్ టెక్నాలజీస్ ప్రారంభం
- పబ్లిక్ గార్డెన్‌లో ఐటీ టవర్, హనుమకొండ బస్టాండ్ పనులకు శ్రీకారం
- వరద ముంపు నివారణ పనులకు శంకుస్థాపన

- మధ్య పేజీలో

### బీఆర్‌ఎస్‌లో కేటీఆర్ జోష్

- ఈస్ట్, వెస్ట్ నియోజకవర్గాల్లో సభలకు పోటెత్తిన పార్టీ శ్రేణులు, సంక్షేమ పథకాల లబ్ధిదారులు
- ఉత్సాహంగా తరలివచ్చిన ప్రజలు
- గులాబీ కార్యకర్తల్లో నూతనోత్తేజం నింపిన రామన్న
- రెండు సభల విజయవంతం.. కార్యకర్తలు, ప్రజాప్రతినిధుల హర్షం
- కోలాటం, డప్పు వాయిద్యాలతో మంత్రికి స్వాగతం
- ఆటపాటలతో అలరించిన ఏపూరి సోమన్న, మధుప్రియ



వడ్లకొండలో విద్యార్థులతో కలిసి అల్పాహారం తీసుకుంటున్న కలెక్టర్ శివలింగయ్య, డీఈవో రాము

## సర్కారు స్కూళ్ల బలోపేతమే ధ్యేయం

- విద్యార్థులకు నాణ్యమైన విద్య, పోషకాహారం
- కార్పొరేట్‌కు దీటుగా మౌలిక వసతులు
- కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య
- వడ్లకొండ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అల్పాహారం ప్రారంభం

8



జనగామలోని పాఠశాలలో విద్యార్థినితో మాట్లాడుతున్న జూలూరు గౌరీశంకర్

తొమ్మిదేళ్లలోనే తెలంగాణలో

## అద్భుత ప్రగతి

- సాగునీటి ప్రాజెక్టులతో బీడు భూములు సస్యశ్యామలం
- 'మిషన్‌భగీరథ'తో ఇంటింటికీ తాగునీరు
- సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరు గౌరీశంకర్
- జనగామలోని ప్రభుత్వ పాఠశాలల పరిశీలన

8